www.sakshieducation.com

# 202

**I**

Total No. of Questions– **16**

Total No. of Printed Pages– **4** **Regd. No.** | | | | | | | | | | |

**Part II**

**TELUGU**

**Paper II**

**(Second Language)**

***Time : 3 Hours*** ***Max. Marks : 100***

సూచన: (1) ప్రశ్న పత్రం ప్రకారము వరుసక్రమంలో సమాధానాలు వ్రాయాలి.

(2) ఒక్క మార్కు జవాబులను కేటాయించిన ప్రశ్నల క్రింద వరుసక్రమంలో వ్రాయాలి.

**I.** ఈ క్రింది పద్యాలలో **ఒకదానికి** ప్రతిపదార్థ తాత్పర్యములను వ్రాయండి. 1×8=8

(1) ప్రారంభించిన వేద పాఠమునకున్ బ్రత్యూహ మౌనంచునో
యేరా తమ్ముడ! నన్ను జూడఁజనుదే వెన్నాళ్ళనో యుండి చ
క్షూరాజీవ యుగంబు వాచె నినుఁగన్గో కున్కి మీ బావయున్
నీరాకల్ మదిఁగోరు చంద్రు పొడువున్ నీరాకరంబుంబలెన్.

(2) విరిగె పరాధికార పరిపీడిత దుఃఖకుజంబు, తోచెనా
ధరణి స్వతంత్ర చూతము, సుధామయ పక్వఫలంబు లిచ్చు సో
దరవరులార! పోషణ విధానము నారసి పెంచకుండినన్
పురువులు ముట్టి ఘర్షఫల పుష్పములం దిని పాడుసేయ వే!

**II.** ఈ క్రింది వానిలో ఒకప్రశ్నకు **20** పంక్తులలో సమాధానం వ్రాయండి. 1×6=6

(1) కిరాతకుడు అర్జునుని యుద్ధానికి ప్రేరేపించిన తీరు ఎట్టిది?

(2) శ్రీకృష్ణుడు అమరావతికి వెళ్ళి అదితి కుండలాలు సమర్పించడానికి కారణమేమిటి? వివరించండి.

**III.** ఈ క్రింది వానిలో ఒకప్రశ్నకు **20** పంక్తులలో సమాధానము వ్రాయండి. 1×6=6

(1) గోలకొండ పట్టణంలో వర్తక వాణిజ్య విశేషాలు తెలపండి.

(2) నాలుగు తెలుగు జాతీయాలను ఉదాహరణలతో వర్ణించండి.


www.sakshieducation.com

www.sakshieducation.com

**IV.** ఈ క్రింది వానిలో రెండు ప్రశ్నలకు **15** పంక్తులలో సమాధానం వ్రాయండి. 2×4=8

(1) 'కనువిప్పు' నాటిక సారాంశము.

(2) రైతు ఆర్థిక పరిస్థితులను పేర్కొనండి.

(3) కొత్త ఆఫీసరు ఆఫీసును సంస్కరించడానికి ఎన్నుకొన్న మార్గాన్ని వివరించండి.

(4) కొమరయ్య పాత్ర స్వభావాన్ని వివరించండి.

**V.** ఈ క్రింది వానిలో **రెండింటికి** సందర్భ సహిత వ్యాఖ్యలు వ్రాయండి. 2×3=6

(1) 'పుళిందాధిప యేమిటికిఁబలికె ధీ భంగిన్'

(2) 'సాలగ్రామఖనిం జనించునెకదా జాత్యల్ప పాషాణముల్'.

(3) 'రాత్రికి వచ్చిన చుట్టంలా తిష్టవేస్తుంది తీరిగ్గా'.

(4) 'కొలువు కుదిరి ఎన్నాళ్ళయిందో'.

**VI.** ఈ క్రింది వానిలో **రెండింటికి** సందర్భ సహిత వ్యాఖ్యలు వ్రాయండి. 2×3=6

(1) 'ఏడ్పీళ్ళకు చన్నీళ్ళు ఆసరన్నట్టు'.

(2) 'పరువూ పోతుంది, పరవతీ పోతుంది'.

(3) 'అంతా చెప్పనిచ్చి, సీతకు రాముడేం కావాలంటే'

(4) 'పండించేవరకే పంట మనది'.

**VII.** క్రింది వానిలో **రెండింటికి** సంక్షిప్త సమాధానాలు వ్రాయండి. 2×2=4

(1) నిగమ శర్మ రాకకోసం అక్క ఎలా ఆరాటపడింది?

(2) స్వాతంత్ర్యం కోసం పోరాడిన వారెవరు?

(3) పసివాడిపై కురిసే వర్ష స్వభావాన్ని తెలపండి.

(4) బాలజీతగాని వేషధారణ తెలపండి.

**VIII.** ఈ క్రింది వానిలో **రెండింటికి** సంక్షిప్త సమాధానాలు వ్రాయండి. 2×2=4

(1) ఎద్దును కొన్న కొత్తలో యజమాని ఎలా గౌరవించేవాడు?

(2) లేపాక్షి శిల్ప సౌందర్యాన్ని తెలపండి.

(3) కుటుంబాలలో స్త్రీలపై అణచివేత ఎలా ఉండేది?

(4) చార్లీచాప్లిన్ తల్లిని పరిచయము చేయండి.

**IX.** ఈ క్రింది ప్రశ్నలన్నింటికీ ఒక వాక్యంలో సమాధానములు వ్రాయండి. 6×1=6

(1) శివుని చాపము పేరేమి?



www.sakshieducation.com

www.sakshieducation.com

(2) నిగమ శర్మ చదువులను తోటివారలేమని భావించారు?

(3) ఇంద్రుని ఆయుధం పేరేమి?

(4) గొలుసులో బలమైన దేమిటి?

(5) ఫ్రీవర్స్ ఫ్రంట్‌ను స్థాపించినది ఎవరు?

(6) పల్లెటూరి పిల్లగాడా-గేయ రచయిత ఎవరు?

**X.** ఈ క్రింది ప్రశ్నలన్నింటికి ఒక్క వాక్యములో సమాధానాలు వ్రాయండి. 6×1=6

(1) వజ్రాలకు పుట్టినిల్లు ఏది?

(2) గోపీచంద్ రచించిన రెండు నవలల పేర్లు తెలపండి.

(3) 'లేపాక్షి బసవయ్య లేచి రావయ్య' అని పిలిచిన కవి ఎవరు?

(4) ఉడుము ఏ జాతికి చెందిన జంతువు?

(5) ఒడిబియ్యం ఆచారం దేనికి ప్రతీక?

(6) హిట్లర్ చర్యలను నిరసిస్తూ చార్లీచాప్లిన్ తీసిన సినిమా ఏది?

**XI.** క్రింది వానిలో ఒకదానికి లక్షణాలు తెలిపి ఉదాహరణతో సమన్వయించండి. 1×6=6

(1) ఉత్పలమాల.

(2) మత్తేభము.

(3) తేటగీతి.

**XII.** క్రింది ప్రశ్నలన్నింటికీ ఒక వాక్యంలో సమాధానములు వ్రాయండి. 6×1=6

(1) గురువు అనగా నేమి?

(2) చంపకమాల గణాలేవి?

(3) ప్రాస అనగా నేమి?

(4) సీసపద్యమునకు అనుబంధముగా ఏయే పద్యాలుండాలి?

(5) కందమునకు కల ప్రసిద్ధి ఏమిటి?

(6) శార్దూల పద్యంలో యతిస్థానం ఎన్నో అక్షరంలో ఉంటుంది?

**XIII.** ఈ క్రింది వానిలో ఒకదానికి లక్షణాలు తెలిపి, ఉదాహరణతో సమన్వయించండి. 1×6=6

(1) వృత్త్యను ప్రాస.

(2) స్వభావోక్తి.

(3) అతిశయోక్తి.



www.sakshieducation.com

**XIV.** ఈ క్రింది ప్రశ్నలన్నింటికీ ఒక్క వాక్యంలో సమాధానం వ్రాయండి. 6×1=6

(1) అలంకారము లెన్ని రకములు?

(2) అంత్యానుప్రాసకు ఉదాహరణ వ్రాయండి.

(3) ఉపమేయ మనగా నేమి?

(4) ఉపమాన, ఉపమేయములకు అభేధం చెప్పే అలంకారము ఏది?

(5) కావ్య సౌందర్యాన్ని కలిగించేవి ఏవి?

(6) కమలాక్షు నర్చించు కరములు-కరములు. ఇందు కల అలంకారము ఏది?

**XV.** ఈ క్రింది పేర్కొన్న పదాల ఆధారంగా చేసుకొని ఆదాయ పత్రం కొరకు విజ్ఞాపన చేయడాన్కి వెళ్ళినపుడు అధికారితో సంభాషణ. 1×6=6

ఆదాయ పత్రం-ధరఖాస్తు-జతపరచు-ఉపకారవేతనం.

**XVI.** (అ) ఈ క్రింది ప్రశ్నలకు ఒక్క వాక్యంలో సమాధానాలు వ్రాయండి. 5×1=5

(1) భాషాభాగము లెన్ని రకాలు?

(2) అవ్యయ మనగా నేమి?

(3) 'రాణి మంచి తెలివి గల పిల్ల' వాక్యంలో విశేషణ మేది?

(4) 'శ్రీను గ్రంథాలయానికి వెళ్ళాడు'. వాక్యంలో క్రియ ఏది?

(5) నామవాచక మనగా నేమి?

(ఆ) ఈ క్రింది ప్రశ్నలకు ఒక్క వాక్యంలో సమాధానాలు వ్రాయండి. 5×1=5

(1) భావదోషానికి ఉదాహరణ వ్రాయండి.

(2) 'కుక్క అన్నం తిన్నాడు' వాక్యంలో దోషాన్ని సరిచేయండి.

(3) వర్ణమార్పిడికి ఒక ఉదాహరణ వ్రాయండి.

(4) వాక్యదోషములు ఎన్ని రకాలు?

(5) అనునాసిక దోషానికి ఒక ఉదాహరణ వ్రాయండి.

www.sakshieducation.com